

# కాకి?-కోకిల?

పవనినిర్మల
ప్రభావతి

వంటసామాను వేసిన గోతాం, చిన్న సూట్‌కేసూ, ఓ చిన్న కర్రెలమోపూ, స్టౌ పెట్టిన అట్టపెట్టె. కిరసనాయిల్‌డబ్బా ఇలా ఒకొటొకటిగా బడిపిల్లల నెత్తిన పెడుతున్న తరళ తాచుపాములా బుసలు కొడుతూంది. పంతులమ్మ అలా మండి పోతున్నందుకు (లోలోపల) కారణం ఆ వూరి ప్రెసిడెంటు పెరుమాళ్ళుకు తెలుసు. తన కాస్తంత దూరంలో నిల్చునివున్న తమ్ముడు నరసింహం కేసి కసిగాచూచాడు. నరసింహం, నరసింహంలానే నిర్లక్ష్యంగా జులపాల్లాటి క్రాఫ్‌ను, తలతోనే వెనక్కి విదిలించుకున్నాడు.

"నీ మగసిరి మండిపోను! పల్లెటూరనీ పలుకుబడిగలవారమనీ, కొండంత ఆశతో, కాస్తంత నిలువనీడ ఇవ్వమని కోరిన పెళ్ళిగాని పంతులమ్మను.. .అది కాస్త యిచ్చామన్న అహంతో, నీలువునా ముంచుదామని చూశావు. రోషంగల పిల్ల, బిచాణా ఎత్తివేస్తుంది! ఎగస్ పార్టీ గోవిందరావు అప్పుడే వాసన పట్టి కబురంపాడు ఆమెకు. అప్పటికప్పుడే వాళ్ళ పశువులకొట్టాం శుభ్రం చేయించి, చుట్టూరా దడి కట్టించి, పాలు, పెరుగూ, నెయ్యీ, తన ఇంటినించి ఇచ్చే ఏర్పాటు కూడా చేసేశాడు ఇదొక్కటీ చాలు ..రేపొద్దున్న ఎలక్షన్‌లో జనం నా కాళ్ళు మొదలంటా నరకటానికి! కాకున్నా అంత ఒళ్లెరగని కామ మేమిటి? అవతలి మనిషి పాపి? నీరా? అన్న అంచనా అక్కర లేదూ? వాకూ నలభై దాటాయి! ఇలాటి అవకతవక చేశావా ఏనాడేనా? ఎక్కడో, ఏమిటో? గుట్టూ ...గుంభనా ...మూడో కంటివాడికి తెలీదు!

నీ వ్యవహారం? అప్పటి కప్పుడే పొక్కిపోయింది చూడు, తెల్లారిందో లేదో ..నీ తెలివి తెల్లారినట్టే ...నిన్నలా రాత్రి మన ముందుగదిలో నిశ్చింతగా నిద్రపోతున్న పంతులమ్మ దగ్గరకు ...ఆ బోతులా వెళ్ళావని. ఆమె నిన్నూ, నిన్ను కన్నవాళ్ళనీ....నిన్ను ఇలా తయారుచేసిన నన్నూ, ఆశ్రయమిచ్చి, అక్రమానికి దిగిన మన పెద్దమనిషి తరహానే నిర్మోహమాటంగా దులిపిన వైనం సూర్యోదయం. కంటే ముందే....శర వేగంతో, గాలితోబాటు దూసుకుపోయాయి?

నిన్ను నాలుగు తగలనివ్వొచ్చు .. కానీ....కాదే ..ఒచ్చిన చిక్కు ఒక్కటే! నువ్వూ, గోవిందరావూ చేతులు కలిపితే, ఇక ప్రెసిడెంట్‌గిరికి నీళ్ళు వదులుకోవలసి వస్తుంది నేను! దాని దుంపతెగ! ఓసారి ప్రెసిడెంటు అయ్యాక, ఇక ఆ పదవిని ప్రాణాలు ఒడ్డి అయినా నిలుపుకోవలసి వస్తుంది.

ఆ మటుకూ ఆ తరళమ్మను బ్రతిమాలాను. "నా తమ్ముడు 'కాకి' అయితే కావచ్చుగానీ ...నేను 'కోయిల'ను తల్లీ! మరోమారు ఇలాటి పని జరగనివ్వను" అంటూ. ఏం లాభం....గోవిందరావు

కాలం విసిరాడు. ఈ చేవ గాలానికి తగిలింది. వెఱతోంది! సరేకానీ! అక్కడ ఈ పూటకిమరో నాలుగు పూటలూ వుండనిచ్చి గుమాస్తా రాములిచేత చెప్పి పంపిస్తాను. తిరిగి నా గూటికే రమ్మని ..నిశ్చింతగా వుండమనీ. రాములు కుల మేదైనా, సాంప్రదాయమైన కుర్రాడు . ''

"వెళ్ళొస్తా బాబాయిగారూ!'

ఊంగుమన్న తరళ కంఠస్వరం పెరుమాళ్ల స్వగతాన్ని త్రుంచివేసింది. చామనఛాయలో, సన్నగా పొడుగ్గా వున్న తరళ, పెదవులు నొక్కిపట్టి, సంస్కారహద్దులలో, సభ్యత పరిధిలో తనను తాను నిగ్రహించుకొంటోంది.

"ఇంకేం చెప్పనమ్మాయీ! కానీ చదువుకున్న దానివి, సంపాదనపరురాలివి. నువ్వే ఆలోచించు. పారం రాని కుర్రాడికి.... మొదటిసారే పేముబెత్తం రుచి చూపే కంటే, ఒక్కసారి మందలించి చూడటం మంచిది. ఇది నీకు తెలియని సంగతి కాదనుకో. ఏం చేస్తాం? కాకులూ. కోయిలలూ, ఒకే గూటిలో వుంటాయంటారు పెద్దవాళ్ళు!" పెరుమాళ్ళు వయసును మించిన పెద్దరికాన్ని, పెద్దమనిషి తరహాని రంగరించాడు మాటలతో. తరళకు తలనొప్పిగా ఉంది. అసలే రాత్రంతా నిద్రలేదు. మనస్సు మండిపోతుంది. పైపెచ్చు కాఫీ చేసుకు తాగితేగానీ తనెవరో....ఏమిటో కూడా గుర్తుకు రానంతగా మెదడు మొద్దుబారిపోయావుంది! అర్ధరాత్రినుంచీ షుమారు అరవై మార్లయినా ఈ 'కాకి-కోయిల' సామ్యం చెబుతూనే వున్నాడు పెరుమాళ్ళు. బహుశా ఏదో ఎలక్షన్ సందర్భంలో వంటబట్టిన ఊతపదాల్లా వున్నాయి ఆయనగారి కివి!

"...గొంతు విప్పాక, రెంటి గూళ్లూ వేరు కాక తప్పదనీ అంటారనుకో."

"వెళ్లొస్తా బాబాయిగారూ! అప్పుడే ఆరున్నర కావొస్తోంది టైం. ఏడున్నరకల్లా స్కూలు మొదలవ్వాలి కదా!" ఇక జవాబు ఆశించకుండా, ఆఖరుగా మిగిలిన ప్లాస్కూ, చిన్న గొడుగూ చేతపట్టుక, గోవిందరావింటివైపు నడిచింది తరళ.

గోవిందరావూ, అతగాడి నలుగురు కొడుకులూ. భార్యా, ఐదుగురు జీతగాళ్లూ, ప్రపంచాన్ని జయించిన వీరుల్లా, ఉత్సాహంగా ఎదురొచ్చారు. సుమారు మూడెకరాల ఖాళీస్థలంలో, రాజప్రసాదం లాటి పెద్ద పాతకాలపు భవంతివేపు అడుగులు వేస్తుంటే తరళ గుండె గుబగుబ లాడిందెందుకో. ఒక్క సింగిల్ టీచరున్న చిన్న స్కూలుగల ఈ గ్రామంలో, పెరుమాళ్లు మకుటంలేని మహారాజు అయితే, గోవిందరావు తలవంచని వీరుడు! గ్రామం రెండు ముక్కలయిందన్నట్లు ఇద్దరికీ రెండు పార్టీలూ, పోటీలూ .. ఇరువురిలో ఏ ఒక్కరినో ఆశ్రయిస్తే తప్పు, అనుసరిస్తే తప్పు, పొరుగువాడికి పచ్చిగంగ దొరకవన్న నిజం, తరళ, ఆ స్కూలుకు మొదటి

తీదరుగా వచ్చి, మొదటిరోజే తెలుసుకుంది! ఉద్యోగరీత్యా తను కలుసుకోవలసింది పెరుమాళ్లను....ఆ పనే చేసింది ...అత గాడి విశాలమైన ఆవరణ, పెద్ద భవనంలో ఓ గది కేటాయించబడటంతో బసఏర్పాటు ఓ కొలిక్కి వచ్చిందనుకుంది! కానీ అప్పు డప్పుడూ . . ఈ పార్టీలూ, పాడూ తల్పు తున్నప్పుడల్లా రాజీనామా గీకి పారెయ్యా లనిపించేసి! ఏం లాభం? ఆరుగురు అర్భకులకు అక్కగా, ఆరు సంవత్స రాలుగా బి.ఏ. పాసుకానడానికి మానవ మాత్రం ప్రాస్తూ అందులో "కుటుంబానికి మచ్చ తెచ్చే పనులు చెయ్యక....నీ ఉనికి మరొకళ్ళకి తెలియనంతటి మంచిగా మసులుకో!" అని నీతులు వ్రాసే తండ్రి తెలివితేటల్ని, అన్న పెద్దరికాన్ని, తల్లి హితబోధల్ని జీర్ణించుకుంటూ....తన మీద తనే విశ్వాసాన్ని పెంచుకుంది! తనకు తనొక్కర్తే అనుకుంది. పెరుమాళ్ళఇల్లు 'కాకి గూడు' అని తేలిపోయింది. ఇక గోవిందరావు ఆశ్రయం 'కోయిల నెలవు' అంటున్నారంతా!

---

కాకి — కోకిల ·

కూతలో తేడా వున్నా కలర్‌లో మార్పిడి జరుగుతుందా?

పసిగుడ్డుగా వున్నపుడు కాకిపెట్టిన గడ్డేగా మేసింది?! వసంతంలో కమ్మని గానంతో విశ్వాన్ని మైమరపించినా కాకిగూటి గుణం మారుతుందని నమ్మక మేమిటీ?

---

ప్రయత్నం ఏమీ చెయ్యని మహా మేధావి! ఒక్కగా నొక్క అన్నకు పెద్ద చెల్లెలిగా, ఆడపిల్లకు నాలుగక్షరాలు చెప్పించి, ఉద్యోగంలో వదిలేస్తే, ఇక దానికి పెళ్ళి అవసరం లేదనీ, పదిమంది మగపిల్లలు పెట్టుగా కుటుంబాన్ని లాక్కువస్తుందనీ. గ్రహించిన తల్లిదండ్రులకు - పిల్లగా పుట్టిన తను ఆ బంధాలు ఎలా వదిలించు కోగలదు? అంత దూరాన వున్న అడవి లాటి పల్లెలో - తన మానాన తనని బ్రతకమని వదిలేసి, వారానికో జాబు

"రా! రా! పంతులమ్మా! ఇక్క డెవరూ కొత్తవాళ్ళనుకోకు. ఇది పరాయి యిల్లు అనుకోకు. ఇదుంది చూడు..ఇది... నా భార్య పేరేమంత షోకైనది కాదులే, వెంకమ్మ. అది నీ స్వంత అప్పచెల్లె లనుకో. ఇదిగో ఈ బృందమంతా వీడు నా పెద్దవాడు. బస్తీలో ఇంటర్ చదువు తున్నాడు. ఇదుగో మూడు నాలుగు వెధవ లిద్దరూ. ఒకడు ఐదు, ఒకడు రెండు ... అన్నమాటేగానీ అక్షరముక్కలు రాలే దింకా! నీ శిష్యులు వీళ్ళిద్దరూ. ఇదుగో

వీళ్ళంతా నా పెద్దయ్యగాళ్లు. చాకలిదివుండనే వుండె. నాకు అరలూ తెరలూ పనికిరావు. అందరం ఒకింట్లో మనుష్యుల్లా మెలగుదాం."

గోవిందరావు పలకరింపూ, వాళ్ళందరూ ఇచ్చిన స్వాగతం చూస్తూంటే.... తరళకు తను మరో లోకంలో అడుగెట్టా ననిపించింది, ఆయన చెబుతున్నట్లు తన స్వంత అక్కగారింటికి వచ్చినట్టు తోచింది. "కాకిగూటిలో నుంచి తప్పించుకున్నాను. నిజం!" అందామె మనస్సు వుల్లాసంగా.

* * *

నెలరోజులు తిరిగేసరికి తరళ మనస్సు విశ్రాంతగా తయారయింది. మనిషీ కాస్తంత వళ్ళు చేసి, వన్నె పెట్టింది. పండగనీ, పబ్బమనీ వారంలో నాలుగు రోజులు వెంకమ్మ భోజనానికి పిలుస్తోంది. మిగతా మూడు రోజులూ వండిన కూరలు చేసిన పచ్చళ్లు, మంచి పెరుగూ రానే వస్తుంటే. వేరుగా గొడ్లసావిడిలో అర కట్టారన్న మాటేగానీ, స్కూలువేళ మినహా, వాళ్ళింట్లోనే తన బస! గోవిందరావంటే ఎనలేని గౌరవమూ ఏర్పడింది తరళకు, వయస్సు నలభయి ఐదు సంవత్సరాలు వున్నా మనిషి పడుచువాడిలా వుంటాడు. మాయని చిరునవ్వూ, ఆ పని హాస్య సంభాషణా, ఆదరణా అతగాడి ప్రత్యేకమైన ఆభరణాలు....

"ఒక్కసారి మా పెరుమాళ్ళుబాబు గారు తమర్ని పిల్చుకురమ్మన్నారు!" అంటూ వచ్చారు, ఆ రోజు సాయంత్రం రాములు తరళ దగ్గరకు.

"ఎందుకూ?" కోపంగా అడిగింది తరళ ఈ కోయిలగూటినుంచి ఆ కాకి గూడును చూడాలన్న అసహ్యం వేస్తోంది ఆమెకు.

"ఏమో నాకు చెప్పలా!"

"ఏమిటట?" వెంకమ్మ వచ్చిందీ లోగా. సంగతి తెలుసుకుంది.




ఆశ

పాట్ పాన్

★ భారతదేశంలో మొట్టమొదటిది
గంటకు 300 నుండి 400 పూరీలు.
భకారీలు చెయ్యవచ్చు

ఐ. బి. ఇండస్ట్రీస్
నవసారి (గుజరాత్)

ADROIT/IB/96




"మరి వెళతావా?" అనుమానంగా చూస్తూ అడిగింది. తరళ ఇరకాటంలో పడింది. 'మీ వాడిని అడగండి. వారెలా చెబితే అలా చేస్తాము" అంది మెల్లిగా. మరో ఐదు నిముషాల్లో గోవిందరావే అక్కడికి వచ్చాడు.

"ఊ! ఇక్కడ నువ్వేం అగచాట్లు పడుతున్నావో నీ నోటి చేత చెప్పించాలనిలే. .ఆ పిలుపు, అదేమంటే కాకులూ, కోయిలలూ అంటూ సామెతలూ మొదలెడతాడు...." సాలోచనగా చూస్తూ అన్నాడు గోవిందరావు.

తరళ కోపంగా తల విదిల్చింది. "నాకిక్కడ రాజాలా జరుగుతోంది! ఆ మాటే చెబుతాను. భయమా?"

గోవిందరావు మెప్పుదలగా నవ్వాడు. "భేష్! నాకు తెల్సు, నువ్వు ముక్కుకు సూటిగా పోయే పిల్లవని. వెళ్ళిరా. ఎంతైనా ప్రెసిడెంటు ఆయన. నువ్వాయన నమస్కరించుకు పోవాల్సిన ఉద్యోగివి!"

"పంతులమ్మగోరూ! జర ఇటు పోదాం పదండి" అంటూ పెరుమాళ్ళు ఇంటికి పెరటివేపుండే మామిడితోటవేపు దారితీశాడు రాములు.

"పెరటిత్రోవన ఎందుకూ వెళ్ళటం?" అంది తరళ విసుగ్గా.

"కొంతసేపు కూర్చోండి. నాదొక్క మాట వినిపోదురుగాని."

కోపంగా అతగాడివేపు చూచింది తరళ. బహుశా స్వతహాగా తెల్లటివాడైనా ఎండకూ, గాలికీ కాలి, కాలి, కమిలినట్లు ఉంటాడు. పాతికేళ్ళవయస్సున్నా, పసి

పిల్లాడిలా, అమాయకమైన చూపులు.... బహుశా ఇతను తన స్వామి (పెరుమాళ్ళు) గొప్పవాడనీ, గోవిందరావు చెడ్డవాడనీ చెప్పి ...స్వామిభక్తి ప్రదర్శించుకోవాలనుకుంటున్నాడు కాబోలు . .

ఇతనిని గురించి చాలా వింది తను పేద్యగాళ్ళ ద్వారా! పెరుమాళ్లు పెళ్ళయిన కొత్తలో శ్రీరామనవమి ఉత్సవాలకు భద్రాద్రి వెడితే ...గుట్టల మాటున పసిగుడ్డుగా దొరికాడట! కులమూ, జాతీ ఏదో తెలీకున్నా. చూస్తూ, చూస్తూ పారవెయ్య లేక, వెంట తీసుక వచ్చి, ఇంటి పశువుల పాకలో తొట్టి కట్టించాడట. దోవనబోయే ప్రతి వాలింతా... కడుపు పెరిగిన ప్రతి తల్లీ చనుబాలిచ్చిందట-పెరిగే కొద్దీ పెరుమాళ్ళకు కుడిభుజంగా ఉంటూ ఇంటి వ్యవహారాలు,కమతం చక్కదిద్దుతున్నాడు కాబట్టి పెరుమాళ్ళు నిశ్చింతంగా రాజకీయాల్లోకి దిగాడట-నెగ్గుక వస్తున్నాడట.

"తరళమ్మగారూ," రాములు గొంతు చాలా మెల్లిగా వినయంగా, ధ్వనించటంలో, ఆలోచనలు వదలి చిరాగ్గా వాడికేసి చూచింది తరళ.

"తమరిలా ఇంగ్లీషు చదువుకున్న వాణ్ని కాదు నేను, ఒక్క మాట వినండి. మీరు కొత్తవారు. మీకు భర్త అనే ఆలంబన లేనిది - ఈ గ్రామంలోనే కాదు ఏ గ్రామంలోనైనా ఇలాటి చిక్కులు సంభవిస్తుంటాయి. కాకులేవో - కోయిల్లేవో తమరు పోల్చుకోలేరిక్కడ....ఇంకా ఏదో చెప్పబోతున్న రాములు మాటలకు అడ్డొస్తూ అరిచింది తరళ.

"ఇదేనా నువ్వు చెప్పదల్చుకుంది? ఈ కాకులలతో కోయిలలతో—వినలేక ఛస్తున్నాను... పద నాకు టైం లేదు.... మీ బాబుగారితో మాట్లాడి వెళ్ళాలి త్వరగా!'' ముళ్ళ మీద నడుస్తున్నట్లే నడిచిందిముందుకు ...వెనకనుంచి రాములు నిట్టూర్పు వినిపించి మరి కాస్త విసుక్కకగిందామె.

"రా! రా! పంతులమ్మా! ఎట్లా ఉన్నావో. ఏమిటో! మళ్ళీ తిరిగి చూడ లేదు ఇటువేపు!" పెరుమాళ్ళు ఆప్యాయంగా పలకరించాడు.

"ఏదీ టైము వుండటం లేదు...." పొడిగా అంది.

"ఒక్కమాట వినిపో ...అట్టేఆలస్యం చెయ్యను ...మా నరసింహులు వూరి కెళ్ళిపొయ్యాడు. ఇకవాడు ఇక్కడికి రాడు ... బస్తీలోనే బట్టలషాపు పెట్టుకుంటాడు. ఇక నీ కొచ్చిన ఫర్వాలేదు. నేను నీ తోబుట్టువులాటి వాణ్ని ...అదుగో ...అది నీ వదిన ...నీ తల్లిలా తన కడుపులో పెట్టుకుంటుంది....నువ్వు తిరిగిరా! వూళ్లో తలెత్తుకొలేకుండా ఉన్నాను....మా వాడు చెసిన పనికి నువ్వు గోవిందరావింట్లో వుండటానికి-పెరుమాళ్ళు కంఠస్వరంలో ఎంతో బాధ, వేడికోలు నిండివున్నాయి. తరళ క్షణకాలం మౌనంగా వుంది

పోయింది. తమ సంభాషణకు సాక్ష్యంగా రాములు తప్ప మరెవ్వరూ లేరక్కడ. దృఢ నిశ్చయంతో మెల్లిగా అంది...." మిమ్మల్ని అవమానపరచాలనే భావం నాకు లేదు....కానీ తమ దయవల్ల ....తమ రన్నట్లు కాకులేవో! కోయిలలేవో పోల్చు కొనే అవకాశం మాత్రం దొరికింది! చివర మాటంటూ హేళనగా రాములు వేపు చూచింది తరళ....రాములు తలొంచు కొన్నాడు.

"నిజంగా?" పెరుమాళ్లు ఆనందంగా అరిచాడు ..మరి పోల్చుకున్నావు కదా?"

"అహాఁ! ఇక చీటికీ మాటికీ పిల్లి పిల్లల్లా ఇళ్ళు మార్చడం హాస్యాస్పదం గా వుంటుంది. ఏదేనా అసౌకర్యమనిపిస్తే తిరిగి తమ అండ వుండనే వుందె!", చివరి మాటలు ఆమె ఏ భావంతో అందో, శ్రోత లిద్దరికీ అర్థం కాలేదో, అయినా వూరుకున్నారో తెలీదు.

'మరి వెళ్లొస్తా!'' తరళ తిరిగి బయలు దేరింది. రాములు మౌనంగా అనుస రించాడు. "ఏ క్షణాన్నొచ్చి కేకేసినానే పలుకుతానండీ! గేటువద్ద పాకలోనేనే మండేది!" అన్నాడు శ్రోవలో. తరళ నవ్వుకుంది. ఈ వెర్రి మనిషికి తన మాటల్లో....తనా ఇంటికి తిరిగి వస్తానన్న అర్థం ధ్వనించింది కాబోలు!

జరిగిందంతా తూ. చ. తప్పకుండా గోవిందరావుగారితో. వెంకమ్మతో చెప్పేంత వరకూ -తరళకు తోచలేదు....వాళ్ళతో చనివ్వలేదు.

* * *

శివరాత్రి నాడు . .పగలంతా ఊరేగే ప్రభలతో వూరు వూరంతా ఎంత కోలా హలంగా వుందో, ప్రభలతోబాటు. వూరి లోని పడుచులూ, పడుచుకుర్రాళ్లూ, నడవ గలిగిన ముసలీ ముతకా అంతా వెళ్ళ టంతో... మనుషుల్లేని వూరిలా మాటు మణిగి వుంది. గోవిందరావు జీతగాళ్లూ, పిల్లలూ కూడా తిరునాళ్ళకు వెళ్ళారు .... పెరుమాళ్లు ఇంట్లో కూడా పెరుమాళ్ళు, అతగాడి భార్యా తప్ప, అందరూ వెళ్లారు. ఎన్నడూలేంది . .రాములు కూడా వెళ్లా డుట!

"రాత్రి పన్నెండు దాటేవరకైనా మేలుకొంటే చాలు....పుణ్యం వస్తుం దిట!" అన్నాడు గోవిందరావు ఆవులిస్తూ నవ్వుతూ.

"అంచేతే ఈ రోజు ఏడయ్యేసరికే ఆవులిస్తున్నారు!" అంది వెంకమ్మ

---

పాండు:- ఓరేయ్ ప్రభూ మీ నాన్న సంవత్సరానికి రెండుసార్లు జండా ఎగరేస్తారని గొప్పా. మా నాన్న రోజు ఎగరేస్తారు.

ప్రభు:- అయితే మీ నాన్న ఏం పని చేస్తారురా!

పాండు:- పెద్ద బ్యాంకిలో ప్యూను. కొండూరి

నవ్వుతూ. తరళ శృతికలిపిందా నవ్వులో.

"చదరంగం ఆడదామా?" అన్నాడు గోవిందరావు భార్యతో.


"నాకా ఆట తలనొప్పి! తరళకొచ్చు మనపిల్లలతో ఆడుతూంటుందెప్పుడూ!"


తరళ, గోవిందరావూ ఆటకూర్చున్నారు... 'శివాశివా" అంటూనే ఆవులిస్తూనే.. ."ఇకనేమేలుకోలేను" అంటూనే నిద్రపోయింది వెంకమ్మ. ఆటసాగుతోంది టైం జరిగిపోతోంది. తరళకు ఆటలో పట్టుదలా, హుషారూ ఎక్కువవుతున్నాయి. గోవిందరావుకు మరేదో ఆలోచనా, ఆట మీద నిర్లక్ష్యతా ఎక్కువవుతున్నాయి.

"ఏమిటా ఎత్తు? మీ అంతట మీరే మీ రాజుని నా కప్పగించేశారు!' నవ్వుతూన్న తరళ....త్రోసినట్లుగా తూలింది. ఏం జరిగిందో గ్రహించే లోగానే గోవిం రావు చేతులు ఆమెను చుట్టివేసి అమాంతం పైకి ఎత్తేశాయి!

"ఏమిటి ..ఏమిటి?" గాలిలో తేల తేలుతున్న దానిలా. .భయంతో గద్ద కట్టుకుపోతూ....మాటసరిగా రాక అరవ బోతున్న ఆమె నోటిని....అతగాడి పెద వులు అదిమేస్తున్నాయి. ఇంత గొడవ జరుగుతున్నా వెంకమ్మ కెందుకు మెల కువ రావటం లేదో . తరళకు అర్థం కావటంలేదు పులినోట్లోని మేకపిల్లలాగ గిజగిజలాడుతోంది.

"ఎవరూలేరు ఎవరికీ అనుమానం రానివ్వను . నా భార్య ఆ కాలపుదే





అయినా ...ఇలాటి విషయాల్లో చాలా సోషల్ ఏమీ అనదు.... తెలిసినా తెలీనట్లు నటిస్తుంది. గుట్టుగా స్తుంది ..నమ్మ అగౌరవంగా చూడద్దు .. పేద్యాగాళ్ళతూ్కడా వాసనరాదు'' మత్తుగా, గమ్మత్తుగా మాట్లాడుతూన్న గోవిందరావు....గదితలుపులు తెరిచివున్నా ఫర్వాలేదంటున్నాడు నవ్వుతూ.

తరళకళ్ళు భైర్లు కమ్ముతున్నాయి. గొంతుక పూడిపోయి గుండె లెవరో పిండేస్తున్నట్లు.. మాట పెగలటం లేదు. రెండు చేతులూ అప్రయత్నింగా జోడించింది. ఆ యిల్లు....ఆ గది ...ఆ మనిషి కాకిగూడులా ...సాలెగూడులా ...భయంకరంగా ఆమె చుట్టూరా తిరుగుతున్నట్లుంది.

"ఛ....ఛ....అలా కంగారు పడితే ''హాయి'' వుండదు తరళా! ఫ్రీగా మెలిగితేనే బావుంటుంది ...'' గోవిందరావు బాగా దగ్గరగా వచ్చాడు. అప్రయత్నంగా కెవ్వుమంటూ అరిచింది తరళ....అ అరుపు మరెవరికీ వినిపించే అవకాశం లేదని ఆమెకూ తెలుసు.

"పంతులమ్మగారూ! భయం లేదులెండి!''

ఏదో పిశాచం గొంతువిన్నట్లు చివ్వున

వెనుదిరిగాడు గోవిందరావు. తనది కాద న్నట్లు పావులు డబ్బాలో వేస్తున్న వెంకమ్మ నివ్వెరపోతూ చూచింది! నట్టేట మునుగనున్న వాడికి నావదొరికినట్లు చూచింది తరళ. నమ్మలేకుండా వుందామె మనస్సు.

"రండిపోదాం!" చేతులో వున్న ముల్లు గర్ర నేలమీద అన్ని దృఢంగా అన్నాడతడు. సోలిపోతున్నట్లున్న ఆమె చట్టూరా చేయివేసి పరుగులాటి నడకతో. ఆవరణ దాటించాడు. భుజం మీదికి లాక్కొని....గబ గబ పెరుమాళ్లు ఇంటి కేసి నడిచాడు. తన చిన్న పాకలో మెల్లిగా దించాడు.

"హాయిగా పడుకోండి! తెల్లారి మాట్లా డుదురుగానీ? నాకు తెలుసు. మా బాబుగా రన్నట్టు....కాకేదో కోకిలేదో....తిరణాల పోతానని అట్టిట్టా తిరిగి మీరు చద రంగం మొదలెట్టేసరికి మీరున్న గది వారకి దొంగలా దాక్కొన్నాను."

తరళ కేమీ వినిపించటంలేదు. కని పించటం లేదు. పది రోజులు తిరిగేసరికి తరళ అమ్మ, నాన్న, అన్నయ్యలు తరళ చచ్చినట్లు ఏడ్చిపోయారు.

కారణం ...ఇంగ్లీషు చదువురాని—పట్నవాసపు నాగరికతలేని ఓ పల్లెటూరి వ్యక్తిని....అఫ్టరాల్ ఓ పశువుని,రాముల్ని తరళ పెళ్లాడేసిందన్న కబురు....తరళే స్వయంగా వ్రాసింది.పైగా . .ఆ ఉత్తరం లోని వాక్యాలు ఆమెకు పిచ్చి పట్టిపోయిం దన్న విషయాన్ని దృఢపరుస్తున్నాయా వారికి.

"చదువు చెప్పింది....నా సంపాద నొక్కటే కావాలిగానీ! నేనేమైనా పర్వా లేదన్న ధోరణిలో....మీ గూటిలోంచి నెట్టేశారు నన్ను .. నరకంపాలు ప్రవ ర్తన చూచి ...పెరుమాళ్లు ఇల్లు కాకి గూడన్న అపోహతో పారిపోయాను.

నన్ను మీరు ఓ విధంగా విసిరివేస్తే-రాములు తల్లి తండ్రులతన్ని.. .తన తల్లె వరో, తండ్రి ఎవరో, కులగోత్రాలేమిటో కూడా తెలుసుకోలేని స్థితిలో... ప్రపం చంలో చావో, బ్రతుకో తేల్చుకోమన్ని, నిర్దాక్షిణ్యంగా త్రోసివేశారు.

పరిస్థితులైతేనేం. అనుభవాల పాఠా లైతేనేం . నేను గ్రహించగలిగాను.... రాములు కోయిలనీ అతగాడి గూడే నాకు చక్కని రక్షణ దుర్గమనీ ఇంగ్లీషు చదువురాకున్నా, డిగ్రీలు లేకున్నా అతగా డిలో మనిషి క్కావలసినవన్నీ, వున్నా యనీ .. "మీకేం భయంలేదు!" అంటూ అతగాడు నా కోసం చాచిన చేతులలో ఎంతటి ఆలోచనా .అనుభవం వుందో గ్రహించాను.

నాకు పెళ్ళి చెయ్యవలసిన బాధ్యత మీకు లేదని మీరు భావించినా! పెళ్ళ య్యాక మీకు తెలియజేయ వలసిన బాధ్యత నాకుందనే ఉద్దేశ్యంతో వ్రాస్తున్నాను. ఇంతకంటే వివరాలు అనవసరమనే నా భావం."

మీ

తరళ."